# పిల్లల కొరకు బైబిలు

## బహుమతులు



# అన్యదేవతలకు నమస్కరించని ముగ్గురు యువకులు


**వ్రాసిన వారు**: Edward Hughes

**వివరించిన వారు**: Jonathan Hay

**అనువాదము చేసినవారు**: Paul Prabhakar P.

**దత్తత చేసుకున్న వారు**: Mary-Anne S.



**కథ** 33 **నుండ** 60

**www.M1914.org**

***Bible for Children,*** *PO Box 3, Winnipeg, MB R3C 2G1 Canada*



అనుమతి: ఈ కథను మీరు అమ్మనంత వరకు దీనిని ముద్రించుటకు మరియు అనుకరించుటకు హక్కు కలదు.


**తెలుగు**

Telugu

రాజైన నెబుకద్నెజరు ఒక గొప్ప బంగారు ప్రతిమను చేయించాడు. బహుశా తన రాజ్యము త్వరలో అంతరించిపోతుందని దేవుడు దానియేలు ద్వారా చేసిన హెచ్చరికను మరిచిపోయి ఉండవచ్చు. తనకు కలలో కనిపించిన బంగారు ప్రతిమను చేయించడం ద్వారా దేవుడు చెప్పిన మాట ప్రకారం జరగదని అనుకొని ఉండవచ్చు.



1

రాజు సేవకులలో ఒకడు ప్రజలకు ఇలా చాటించాడు "రాజు చేయించిన ఈ ప్రతిమకు నమస్కరించుడి, అలాగు చేయని వారందరూ మండుచున్న అగ్నిగుండములో పడవేయబడతారు."



2

హెబ్రీయులైన ముగ్గురు యువకులు షద్రకు, మేషాకు, అబెద్నెగోలు తప్ప అందరూ రాజాజ్ఞ ప్రకారము ఆ విగ్రహమునకు మ్రొక్కారు. ఈ ముగ్గురు యువకులు దానియేలు స్నేహితులు.



3

ఆ సమయంలో దానియేలు అక్కడ ఉన్నట్టుగా మనకు కనిపించుట లేదు. ఒకవేళ దానియేలు అక్కడ ఉన్నను ఖచ్చితముగా విగ్రహమునకు నమస్కరించేవాడు కాదు.



4

దానియేలును అతని స్నేహితులను రాజు హెచ్చించినందున బబులోను జ్ఞానులు వారిపై ద్వేషమును పెంచుకున్నారు.



5

ఆ జ్ఞానులు రాజుతో "రాజా, రాజ్యవ్యవహారములు చూచుటకు నీవు నియమించిన హెబ్రీయులైన షద్రకు, మేషాకు, అబెద్నెగోలు నీకు లోబడుట లేదు, నీవు నిలువబెట్టించిన ప్రతిమకు నమస్కరించుటయేలేదు" అని కొండెములు చెప్పారు.



6



రాజు అత్యాగ్రహముతో మండిపడి వారితో "నేను నిలువబెట్టించిన ప్రతిమకు మీరు నమస్కరించని యెడల మండుచున్న వేడిమి గల అగ్నిగుండములో పడద్రోయబడుదురు. నా చేతిలో మిమ్ములను కాపాడగలిగిన దేవుడెక్కడ ఉన్నాడు?" అన్నాడు.

7

రాజు దేవునికి వ్యతిరేఖముగా మాట్లాడుచూ పెద్ద తప్పు చేస్తున్నాడు. ప్రతిమకు నమస్కరించడం అంటే దేవునికి వ్యతిరేఖముగా తప్పుచేయడమే అని ఆ ముగ్గురికి తెలుసు. వారు దేవునియందు నమ్మికయుంచారు గనుక రాజాజ్ఞకు భయపడలేదు.



8

వారు ధైర్యముతో రాజుకు ఇలా ప్రత్యుత్తరమిచ్చారు. "మేము సేవించుచున్న దేవుడు మండుచున్న వేడిమిగల ఈ అగ్నిగుండము నుండి రక్షించుటకు సమర్థుడు, ఒకవేళ రక్షింపకపోయినను మేము నీవు నిలువబెట్టించిన ప్రతిమకు నమస్కరింపమని రూఢిగా తెలిసికొనుము."



9

రాజు మరింత ఆగ్రహముతో నిండినవాడై అగ్నిని ఏడంతలు చేయమని ఆజ్ఞ ఇచ్చాడు, అయినను ఆ ముగ్గురు ప్రతిమకు నమస్కరింపలేదు.



10

తన సైన్యములోని బలవంతులైన వారిలో కొందరిని రప్పించి షద్రకు, మేషాకు,



అబెద్నెగోలను తాళ్ళతో బంధించి అగ్నిలో పడద్రోయించాడు.

11

ఆ మంటల వేడిమి చేత షద్రకు, మేషాకు, అబెద్నెగోలను అగ్నిలో పడవేసిన వారు కాల్చబడి చనిపోయారు.



12

రాజు దూరము నుండి మండుచున్న వేడిమిగల ఈ అగ్నిగుండములో పడద్రోయబడిన షద్రకు, మేషాకు, అబెద్నెగోలు అగ్నిలో సంచరించడం చూశాడు.



13

అందుకు రాజు మిక్కిలి ఆశ్చర్యపడి "మనము ముగ్గురు మనుష్యులను బంధించి అగ్నిలో త్రోసివేసితిమి గదా?" అని తన సేవకులతో అనినప్పుడు వారు అవునని సమాధానమిచ్చారు.



14













అన్యదేవతలకు నమస్కరించని ముగ్గురు యువకులు

ఈ కథను మనము బైబిలులో

దానియేలు **3**వ అధ్యాయము

అధ్యాయములలో చూడగలము

"నీ వాక్యములు వెల్లడి అగుటతోడనే వెలుగుకలుగును"
కీర్తనలు 119:130

దేవునికి తెలుసు మనము చెడుపనులు చేససిమున్నాము అని,
ఆయన వాటిని పాపము అని పిలుస్తాడు. పాపము వలన వచ్చు జీతము మరణము.

దేవుడు మనలను బహుగాప్రేమించి మనపాపములకు బదులుగా తన కుమారుడైన యేసును సిలువపై మరణించుట కొరకును మరియు మన పాపముల కొరకు శిక్షను భరించుటకును పంపబడెను. యేసే సజీవుడై పరలోకమునకు తిరిగి వెళ్ళెను. ఇప్పుడు మన పాపమును దేవుడు క్షమించును.

నీపాపములనుంచి వెనుతిరగాలి అనుకుంటె, దేవునితో ఈలాగ్గున చెప్పుము: ప్రియమైన దేవా, యేసు నా కొరకు మరణించి తిరిగి సజీవుడైనావని నేను నమ్ముచున్నాను. దయచేసి నాజీవితములోనికి రమ్ము మరియు నాపాపములను క్షమించుము ఆ విదముగా నేను కొత్త జీవితమును పొందెదను. మరియు సదాకాలము నీతో ఉండెదను నేనీ బిడ్డగా జీవించుటకు సహాయము దయచేయుము దేవా. ఆమెన్. యోహాను 3:16

ప్రతీ రోజు బైబిల్ చదివి దేవునితో మాట్లాడుము!